# "మాష్టారూ...పాఠం చెప్పరూ..!"

గోవిందరాజు సీతాదేవి

"నిర్మల..నిమ్మీ..అరె ఇంకా రెడీ దేదా? టిక్కెట్లు రిజర్వు చేయించేశాను. త్వరగ తెమ లాలి"

అంటూ హడావిడిగా కృష్ణ కాలేజీనుం వచ్చి కొందర పడుతుంటే నిర్మల బెల్లం కొట్టిన రాయి లాగా వూరుకుంది.

"అరే.. టైమయిపోతుంటే..యేమిటీ ... కం" అంటూ దగ్గరగా వచ్చి "నిమ్మీ...మళ్ళీ.. జరిగి పోయినవన్నీ గుర్తుచేసుకోవద్దని చెప్పలా.. దాటు గుర్తువచ్చాడా...అబ్బ నువ్వు ఇలా...వుంటే నాకు మాట్లాడటం రాదు"

అంటూ ఆమె కళ్ళనీళ్ళు తుడవటానికి ( మత్ని స్తుంటే అతనిచెయ్యి విసిరి కొట్టింది నిర్మల

"నిర్మలా" అయోమయంగా చూస్తూ ... గాడు పూడుకుపోయిన గొంతుని పెగుల్చుకుని. నన్ను ఇంతకాలం మోసంచేసింది చాలదా? నట నంతా నిజంకాబోలని నమ్మాను. చాలు..ఇ క... నన్ను...నన్ను"

చీరకొంగు నోట్లో కుక్కుకుని దుఃఖం ది ంగు కుంటూ వంటగదిలోకి పారిపోయింది నిర్మ

"మోసమా... నిన్నా... నేను మోసం నా? నీకు మతిపోలేదుకదా?" దగ్గరగా వె డు వోదార్చాలనే వుద్దేశ్యంతో.

"నా దగ్గరికి రావద్దు... రావద్దు" అ టూ నిర్మల దిగ్గరగా అరవటంతో ఇంత యేం చేయు లేక పడక కుర్చీలో వాలిపోయాడు.

న్యూ సైన్సు కాలేజీలో లెక్చరర్‌గా న్న కృష్ణకి రెండు సంవత్సరాల క్రితం ని లతో పెళ్ళి జరిగినా ఒక సంవత్సరం క్రితమే దరా బాద్‌లో కాపురంపెట్టాడు. చిలకా గోరిం కాగా కాలం దొర్లిస్తున్నారు దంపతులిద్దరూ. కాలే ంచి రాగనే చెట్టా పట్టా లేసుకోకపోయినా అం న్ని హితంగా చూసే వాళ్ళకి ఈర్ష్య కల్గేటట్టు మా లకి, షికార్లకి వెడుతూ రోజు ఒక క్షణంగా డిపే కారు.

కొంప మునిగినట్లు నిర్మలకి నెల తప్ ంతో పురిటికి పుట్టింటికి పంపక తప్పలేదు. ందు నెలల క్రితం నిర్మలకి మగశిశువు కలిగి టనే పోవటంతో ఆ దిగులే మనస్సులో ఉం ... ని ఆరోగ్యం పాడు చేసుకుంటుందని కృష్ణ కి వచ్చేశాడు.

నిర్మల ఒక్కర్తీ బెంగగా కూర్చుంటుందని కాలేజీ వదలగానే స్నేహితులు మాటల్లోకి దించు తున్నా నెమ్మదిగా తప్పించుకుని స్కూటరెక్కి "రివ్వు"న వచ్చేసేవాడు ఇంటికి. ఇంటి పనుల్లో నిర్మలకి సహాయ పడుతూ కవ్విస్తూ నవ్విస్తూ గబ గబా తయారై యే పబ్లిక్ గార్డెనుకో తీసుకువెళ్ళి కబుర్లు చెప్పి నవ్విస్తూ కాలం గడిపేసి అలిసిపోయి ఇంటికివచ్చి ఇద్దరూ నిద్రాదేవి ఒడిలో వరిగి పోయేవాడు.

అలాంటిది ఈ రోజు సినిమా ప్రోగ్రాం తనే వేసి తీరా ఇంటికివస్తే అకారణంగా దూరంగా తోసేస్తోంది. మొదటబిడ్డకోసం దుఃఖిస్తోం దేమో అనుకున్నాడు కాని... అదికాదు. అయినా కారణం చెప్పకుండా నిర్మల ఇలా ఎప్పుడూ తనకి బాధ కల్గించలేదు. యేమయి వుంటుందీ?

ఆలోచిస్తున్న కృష్ణ మెదడు వేడెక్కిపోయింది. నిర్మలలో అన్ని గుణాలూ మంచివే అయినా కాస్త పెంకెతనంపాలు యెక్కువ. ప్రతి మనిషి లోనూ యేదో ఒక లోపం లేకుండా వుంటుందా? వుంటే అందరూ దేవతలు కారూ? కాస్త నిదానస్థు డయిన కృష్ణ ఆమె మంకుతనాన్ని తన తెలివి తేటలతోనూ, శాంతంతోనూ దారికి తెచ్చుకుంటూ కాలం గడిపేస్తున్నాడు. కాని ఈ రోజు నిర్మల యెందుకిలా చేస్తోందీ? కృష్ణకి అంతు పట్టలేదు.

రాత్రి 8 గంటలయింది. నిర్మల మౌనంగా వంట పూర్తిచేసుకుని కూర్చుంది. కృష్ణకి అన్పించింది అసలు యేమిటో తనంతతను చెప్పేవరకూ మాట్లాడకూడదు. లేకుంటే అసలు పెంకె ఘటం చచ్చినాచెప్పదు" అని. అయినా అంత బాధకల్గించే పని తను యేంచేశాడు?

మౌనంగానే ఇద్దరూ భోజనం పూర్తిచేశారు. నిర్మల చాప క్రిందపడేసుకుని పడుకుంది. కృష్ణకి గుండెతరుక్కుపోయింది. నిర్మల ఇంకా చాలా బలహీనంగా వున్నది. తనతో యెంత పోట్లాడినా దూరంగాపడుకోలేదు. అలా యెప్పుడైనా జరిగినా రాత్రి సమయంలో వచ్చి తనదగ్గర పడుకోవటంతో కృష్ణ మెలుకువాగావున్నా లేనట్లునటిస్తూ అలవాటు ప్రకారం నిద్రలోనే దగ్గరగాలాక్కుని కళ్ళు ఇంకా గట్టిగా మూసుకునేవాడు. అంతే యెంతపెద్ద తుపా నన్నా ఒక్క క్షణంలో వెలిసిపోయేది. కాని ఈసారి ఇది తేలిగ్గా పోయేటట్లులేదు.

అసలే బలహీనంగావున్న నిర్మల ఇలా బాధ పడుతుంటే ఆరోగ్యం దెబ్బతింటుందేమో? అనే భయం లోపల పీకుతున్నా యేంచెయ్యాలో అర్థం కాక క్రింద పడున్న నిర్మలని అమాంతం రెండు చేతులలోనూ యెత్తుకుని మంచంమీద పడుకోపెట్టి చేతులు గింజుకుంటున్న నిర్మలని గట్టిగా అదిమి పట్టుకుని ప్రాధేయ పూర్వకంగా అడిగాడు.

"నిర్మలా...నేనేం చేశాను. విషయం చెప్పక నువ్వు బాధపడి నన్ను యెందుకు బాధపెడతావ్"

నిర్మల విసురుగా లేవటానికి ప్రయత్నిస్తూ కోపంతో "మీకు... మీకేం తెలియదూ...కట్నం కాపీ అక్కరలేని ఆదర్శపురుషుడు భర్తగా దొరికా డని...పొంగిపోయాను. నిమ్మీ...నువ్వే ... నా రాణివి...అన్నప్పుడు పొంగిపోయాను, కానినన్ను ఇలా మోసం చేస్తారని కలలోకూడా ..."

ఇంక నిర్మల నోట్లోంచి ఒక్క అక్షరం బయ టికి రాలేదు.

"మోసమా! నిన్నా ... నేనా? ఏం చేశాను చెప్పు?"

అతని హృదయంలో అంతవరకూ వున్న జాలి స్థానంలో కాఠిన్యం ఆక్రమించింది ... "చెప్పు" గద్దించి అడిగాడు. అతని కళ్ళు యెర్రగా చింత నిప్పుల్లాగా వెలుగుతున్నాయి. అతని ముఖంలోకి ఒక్క క్షణం చూసిన నిర్మల వణికిపోయింది. కాని ఆమె హృదయంలో మళ్ళీ అగ్నిజ్వాల ప్రజ్వరిల్లింది.

"అలా చూస్తావేం..చెప్పు..నిన్ను చేసిన మోసం ఏమిటి? నేను పెద్ద లక్షాధికారినని చెప్పానా... బ్యాంక్ కాదు, బొచ్చుకుక్క...పెద్ద బంగ్లా వున్నా యని ప్రగల్భాలు పలికానా? అసలు నా సన్నిహితుడా లేవని చెప్పానే...మరి..నిన్ను నేనుచేసిన మోసం యేమి..అది ఇన్ని రోజులూ తెలుసుకోకుండా ఈ రోజు ప్రత్యేకంగా నువ్వు తెలుసుకున్నదేమిటి? చెప్పు"

అతని మాటలో అంత కాఠిన్యం పెనగాన్ని నిర్మల కంపించి పోయింది..కాని...కాని...దుఃఖం కసి పెరిగిపోతుంది.

"మీరు చేస్తున్నది మీకు తెలియదూ...నేను.. నా నోటితో చెప్పాలా..." ధైర్యాన్ని కూడ తీసు



ఉంటూనే ఉంది.

"నిర్మలా..నన్ను చిత్రవధ చేస్తున్నావు అసలు ఈ రోజసలు దయ్యం పట్టలేదుగదా" అసహనంగా అరిచాడు కృష్ణ.

"కాదు...కాదు...పట్టిన దయ్యం వదిలే..." అంది రోషంగా.

చాచి ఒక్క లెంపకాయ కొట్టాలని పదుగా యెత్తిన చెయ్యిని యెంతో సహనంతో దించేశాడు. ఆగ్రహాన్ని అదుపులోకి తెచ్చుకోటానికి పిడికిలి బిగించి ఇటూ అటూ పచార్లు చేస్తూ దీనంగా ఆలోచిస్తున్న కృష్ణకి హాలులోని గడియారం ఠంగ్ ఠంగ్‌మని పన్నెండు గంటలు కొట్టటం వినిపించింది..నిర్మలా, కృష్ణా తప్ప మిగతా ప్రపంచం అంతా నిద్రాదేవి వడిలో విశ్రాంతి తీసుకుంటోంది.

తెల్లవారింది.

పనిమనిషి యాదమ్మ తొమ్మిది గంటలకిగాని పనికిరాలేదు. నిర్మల కోపం అటు తిరిగింది.

"యాదమ్మా! ఇలా వస్తే నాకు అక్కర్లేదు, వెళ్ళిపో" అంటూ కసిరికొట్టింది.

"అమ్మా! ఈ ఒక్కసారికి క్షమించండమ్మా. నీ కాళ్ళు మొక్కుతా." యాదమ్మ మామూలు పాట ప్రారంభించింది.

"అక్కర లేదు." అంటూ కఠినంగా కసిరికొట్టి అప్పటి వరకూ పనిచేసిన జీతం లెక్క కట్టి యాదమ్మ చేతుల్లో పెడుతూ "వెళ్ళిపో" అంటూ లోపలకివస్తూ, యాదమ్మ ముఖాన్ని పరీక్షగాచూసిన నిర్మల నీరైపోయింది.

"అదేమిటే, ముఖం అంతా అలా దెబ్బలూ?"

యాదమ్మ దుఃఖం కట్టలు తెంచుకుంది. "యేం చెప్పనమ్మా ...రాతిరి తాగొచ్చిండు, నా దగ్గర పైసలు యిమ్మన్నాడు. బిడ్డలు యెట్ల బతకాల ... రెక్కలు ముక్కలయి సంపాదిస్తే, మస్తుగా తాగి, నా కష్టం పైసలు యిమ్మంటే యియ్యాలా తల్లీ? అందుకే యీ బగుసుతి. పిల్లది జొరంతో పడుంది. ఆపాపిష్టోడికి అదేం కొక్కర్లా ...యేంజెప్పను?" కళ్ళనీళ్ళు తుడుచుకుంది.

"ఇన్ని దెబ్బలూ తిని ... నువ్వు సంపాదించేది వాడిముఖాన పెట్టి... పిల్లలని పస్తు పడుకోబెట్టి ... ఇలా యాతపడుంటే వాడిని వదిలి ఒక్కతెవూ, ఆ పిల్లలిని దగ్గర పెట్టుకుని పడివుండరాదూ? అయినా నీకు యెన్ని సార్లిలా జరిగినా సిగ్గులేదు. కర్మ, అనుభవించు"

"తెంచుకుంటే పోతాదమ్మా... ఈసంబంధం.. యేటో... అదు అదేనమ్మ మాట ఇది... ఇట్టా పాడైనాడుగాని... లేకుంటే నేనంటే పడిసత్తాడు తల్లీ... లేకుంటే... ఇంతమందిపిల్లలు...అమ్మో పొద్దైంది. ఈ పైసలు నీ కాడే వుంచి బాసన్లెయ్యి ముగ్గెసొత్తా అంటూ గబ గబా యాదమ్మ గడప దిగింది.

ఇంకా నిద్రలేవని కృష్ణ రగ్గు ముసుగులో నుంచే ఈ సంభాషణ వింటూ కదలక మెదలక పడుకున్నారు.

"ఈ ముండాతిని... యేం చేసినా.... పాపం లేదు' పళ్ళు కొరుకుతూ అంటున్న నిర్మలమాటలు వద్దనుకున్నా కృష్ణ చెవుల్లో దూరుతూనే వున్నాయి.

* * *

నిర్మల స్నేహితురాలు జయలక్ష్మి పెత్తనానికి వచ్చింది. కృష్ణ స్నానం చేసి కాఫీకాని. భోజనం కాని చెయ్యకుండానే కాలేజీకి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళేవరకూ "అడిగితేనే పెడదాం" అనుకుని యేదో పని చేసుకుంటున్న నిర్మల స్కూటర్ గేటులోంచి వెళ్ళిపోయిన శబ్దం కాగానే వాకిట్లోకి వచ్చింది ఆదుర్దాగా.

మలుపు తిరుగుతున్న స్కూటర్ ఒక్క క్షణంలో మాయమయింది. అంతవరకూ దిటవుచేసుకున్న మనస్సు యెదురు తిరిగింది. "చూశావా...యెంత మూర్ఖంగా సంచరించావో?" అని అసలు కృష్ణకి లేచి ముఖం కడిగేసరికి, కాఫీ రెడీగా లేకుంటే యెంత కోపం వస్తుందో బాగా తెలుసు నిర్మలకి. అందుకే తనకి కోపం వచ్చినప్పుడల్లా కృష్ణకి కాస్త ఆలస్యంగానే కాఫీ అందుతుంది. గట్టిగా కేకలేస్తే వచ్చే జవాబు 'పాలు రాలేదు...షవలో కిరసనాయిలు.లేదు. లేకుంటే వెధవ తడిబొగ్గులు అంటుకోవు. ఇంకా దేవుడు దయతలిస్తే పాలు విరిగి పోతాయి. అతని బాధ చూసి లోపల సంతోషిస్తుంది." అయ్యగారి తిక్క కుదిరింది...అంతే కావాలి...అనుకుంటూ.

ఈ మాదిరి ఊహలతో యే వెయ్యో కాల్చుకుని లేకుంటే పెరుగు పచ్చడిలో వుప్పు రెండుసార్లు వేసేంతవరకో ఆ ఆలోచనలు అలా సాగుతూనే వుంటాయి. ఆ తర్వాత అనుకుంటుంది. వెధవ వుప్పు రెండోసారి వేసిం తర్వాతగాని మొదటిసారి వేసినట్లు గుర్తు రాదు" అని.

ఈ చికాకులో జయలక్ష్మిని చూడగానే సంబర

వదిపోయింది ... వక్కా
నెట్టి జయతో కబుర్లు చెప్పవచ్చుగా అ
జయలక్ష్మితో కబురు చెప్పాలని ప్రయత్నించినా మనస్సుమాత్రం కృష్ణ కాలేజీలో ... యెంత బాధ పడుతున్నాడో అనే ఆలోచిస్తోంది. ఇద్దరూ ఇలా పేచీ పడ్డప్పుడల్లా ఇంటి ... తనూ కాలేజీలో అతనూ వచ్చి మంచిసీళ్లు ... ఇద్దరికీ తెలుసు.

నిర్మల కణతలు నొక్కు కోవటం ... కంట కనిపెడుతున్న జయలక్ష్మి "యేం... ని... తలనెప్పి వచ్చిందా? ... మీవారు ... అలస్యంగా వెళ్ళినట్లున్నారు... కాలేజీకి ... లేదే... సరిగా టైముకే వెళ్ళారు..." ... అంది.... నిర్మలా... మరోలా అనుకోవు... ఒక్క విషయం చెప్పనా.... చెప్పు ... అంది నీరసంగా యేం వినాలసొస్తుందో అనే ...తో.

"కృష్ణ మంచివాడే కావచ్చు ... కాని అలా ఆ అమ్మాయితో కార్లల్లో తిరుగుతుంటే యేం బాగుంటుందీ... మొన్న మా తమ్ముడు ... "షో" కి వెడితే ఆ అమ్మాయి, మీ ... కన్పించారుట. ఆట విడవగానే జనం తోసు...కూ వస్తుంటే ఆ అమ్మాయి పడబోతే కృష్ణ ...తో అదుర్దాగా పట్టుకుని కారు యెక్కించాడు. ఆ సుకుమారి నడవలేదు కాబోలు. ఆవిడ పెద్ద శ్రీమంతురాలే కావచ్చు కాని ... మనకి యేం బాగుంటుంది? అమె నౌకర్లు ఉత్తరాల ... శ్రీవారికి అందిస్తూనే వుంటారుట ... ప్రపంచం నోరు ముయ్యటం కష్టం. ... కృష్ణ ప్రవర్తన ఈమధ్య యేం బాగాలేదు. నువ్వు ...టికి వెళ్ళినప్పుడు అసలు ఇంట్లోవున్నట్లే కని...చే వాడు. యే రాత్రి తొమ్మిది గంటల తర్వాతనో లైటు వెలిగేది ఇంట్లో. నేను చెప్పినా ... నమ్మవేమో అని ఆలోచిస్తూ వుండిపోయా... ఇప్పటికైనా మించిపోయింది లేదు. ...

మాత్రం అదుపులో పెట్టుకో... అంటూ ఆ కొత్త విషయం నిర్మలచెవినివేసి వెళ్ళిపోయిందిజయలక్ష్మి.

అసలు విన్న యేదో బాబీ స్నేహితుడు ఏసుంది వచ్చి ఈ విషయం చెప్పినప్పటినుంచే తనకి కనువు... మంట చల్లారడంలేదు ఇప్పుడు వివరాలు యిచ్చి వెళ్ళింది జయలక్ష్మి. దుఃఖం ముంచుకురాగా ... కొట్టానడిపోయింది. కృష్ణ యెంత మారిపోయాడు, ఇది యెంతదారి ... యెలా భరించటం?. దుఃఖం కోపంగా మారిపోయింది.

ఆ రాక్షసి వుత్తరాలు కూడా ఇంటికి పంపిస్తుందా? ఆలోచిస్తూ ఆవేశంగా ప్రాయడు సొరుగులూ అలమారూ అన్నీ గాలించేసింది. యేమీ లాభంలేక పోగా ప్రయాసే మిగిలింది. కళ్ళు మూసుకుని పడుకుందామన్నా నిద్ర వస్తేగా చాకలి విడ్డీబట్టలకి రావడంతో పద్దుపుస్తకం కోసం అల మారులో వెతికితే దొరికింది మడిచి జాగ్రత్తగా దాచిన కవరు.

నిర్మల కళ్ళు గబగబా పడివేయాలని ప్రయత్నిస్తుంటె మనస్సు వారించింది. "చదు.. చదవకు.. దానిలో సంగతులు మరీ బాధకల్గించేవి అయితే... చించి అవతల పారెయ్ అని

కాని చించేముందు చదివి ఆ తర్వాత కాల్చి అవతల పారేస్తాను.' అనుకుంటూనే చదవటం మొదలు పెట్టింది.

మాష్టారూ,

నమస్కారం!

బహుశా నన్ను మీరు మరచి వుండవచ్చు. కాని ఈ జీవితంలో మిమ్మల్ని మరువటం ఊహూ ... సాధ్యం కాదు. ఎక్కడి విజయ? యెప్పటి విజయ? ఇక్కడికి యెలా వచ్చింది? అని విస్తుపోతుంది. నేను ఈ మహా పట్నంలో నే వున్నా మీరు యిక్కడే వుద్యోగం చేస్తున్నారనే సంగతి తెలియనే తెలియదు. మీరు స్కూటర్ పై వెడుతుంటే హఠాత్తుగా చూశాను. యెంతో కష్టపడి అడ్రెస్ తెలుసుకున్నాను. ఇలా యెన్ని వి... యాలు రాయను ... కనుక సాయంత్రం 6 గం॥ లకి మా యింటికి వస్తారుగదూ? యెదురుచూస్తూ వుంటాను. నా కారు 5 గం॥ కు మీ యింటి దగ్గర వుంటుంది.

కలవు,
విజయ.

నిర్మల రక్తం వుడుకెత్తిపోయింది.

పాతస్నేహితురాలా? యెంతజాగ్రత్తగాదాచాడో ఉత్తరం.

"అమ్మా...మాష్టరుగారు వున్నారా! అంటు న్నది యెవరా అని తలయెత్తి చూసింది నిర్మల.

"ఎందుకూ! అంటూ

"ఈ పళ్ళు...మా అమ్మగారు ఇచ్చిరమ్మన్నారు అంటూ యాపిల్సూ, ద్రాక్షలూ నిండుగావున్న బుట్ట అక్కడ పెట్టి యెంతో వినయంగా

"అయ్యగారికి చెప్పండి...సాయంత్రం ఒక్కసారి రమ్మని చెప్పమన్నారు"

"ఎవరు...మీ అమ్మగారు?" కటువుగా అడిగింది.

"మా అమ్మగారే ... అంటే ... అయ్యగారికి తెలుసు"

"అదే....అమ్మవారి పేరేమిటని అడుగుతున్నా.

"మా అమ్మ...విజయమ్మగారు...మరి నే వస్తానమ్మా" అంటూనే వెళ్ళిపోయాడు.

ఒక్కసారి ఆ పళ్ళబుట్టవైపు చూసింది నిర్మల యాపిల్సు వెక్కిరిస్తున్నట్లు అన్పించి పళ్ళుమండిపోయింది. కసిగా ఒక్క తన్ను తన్నింది. అబుట్టని. బరువుగా వున్న ఆ బుట్ట కదిలింది గాని బోర్లాపడలేదు. పెధవపళ్లు...మీకూ నేనంటె...పరిహాసమా రెండు చేతులతోనూ యెత్తి బలంగా బైటకు విసిరింది.


యెదురుగా వస్తున్న బాబీ ముఖానికి టక్కున తగిలినప్పుడుగాని నిర్మలకి ఆవేశం తగ్గలేదు.

"బాబోయ్... చచ్చాను. ఏమిటీ ప్రళయం..." అంటూనే తగిలింది. యాపిల్సు బుట్ట అని తెలుసుకోగానే... బాధని అంతలోనే మరచి... పాంటుకి అంటిన దుమ్ము దులుపుకుంటూ...

"అబ్బ... యెన్ని యాపిల్సు... అక్కా... మార్కెట్టులో ఒక్కొటె ఒక్క రూపాయి...యెందుకు విసుక్కోవటం. బావగారియింటదబ్బు వేస్టు చేశారనా.. ఓ...కోపంతో నా ముఖం పగలకొట్టావు!" అంటూ కత్తితెచ్చుకుని ముక్కలు కోసుకుంటూ అక్కా నువ్వు తిను బావగారు యెంత మంచివారూ... కాలేజీ నుంచి రాగానే "థ్యాంక్సు" చెప్పక్కా... ఆ మరిచాను... తిండి గొడవలో... "అంటూ నిర్మల చూడలేదులే అనుకుంటూ రెండు పెద్ద యాపిల్సు పాంటు జేబులో కుక్కటానికి ప్రయత్నిస్తూ.

"అమ్మవీ ఆరోగ్యం యెలా వున్నదో చూసి రమ్మన్నది." బాబీ నిర్మల పినతల్లికొడుకు. అప్పుడప్పుడు వచ్చి నిర్మల యోగక్షేమాలు కనుక్కొని కమ్మ కమ్మగా చేసిపెట్టేటిఫెన్లుతిని కాసేపు కబుర్లు చెప్పి వెళ్ళి పోతూవుంటాడు. బాబీ కొత్తలోనివ ప్రియుడని నిర్మలకి తెలుసు.

పెధవ పళ్ళు ఒక్కటి కూడా మట్టికొట్టుకు



అనుకున్న నిర్మల ఇంకేం చెయ్యగలదు. కృష్ణ చెప్పి చూస్తూ వుండిపోయింది. బాబ్జి వెళ్ళారు కున్నారు.

• • •

రాత్రి తొమ్మిది గంటల వరకూ రోడ్ల తిరిగి తిరిగి విసుగెత్తిన కృష్ణ ఇంటి ముఖం పట్టాడు. ఇల్లంతా యేదో కొత్తగా అనిపించింది నిర్మల పెద్దక్క విమలా, ఆమె భర్త ఆనందరావు నిర్మ లని చూడటానికి కాకినాడ నించి వచ్చారు.

"కాలేజి నించేనా." ఆనందరావు ఇప్పటి వరకూ యెక్కడ వున్నట్లు?' అని అడి గాడు.

యెండకి నల్లగా పెంకులాగా తయారై కృష్ణ ముఖంలో అలసట కొట్టవచ్చినట్లుగా కనిపించింది. విమల లోపల గడపలోంచే మరిదిని యెంతో ఆప్యాయంగా చూస్తోంది. కృష్ణ అంటే ఆమెకు తగని అభిమానం. ఆమెకే కాదు బంధు వర్గంలో అందరికీ అతనంటే ఒక ప్రత్యేకమైన గౌరవం.

కుశల ప్రశ్నల తర్వాత విమల మెల్లగా అంది. "మీరు ఇంక కబుర్లలోకి దిగారంటే ఒక పది దాటుతుంది. అతను వుదయం 9 గంటల్లా వద లిన మనిషి. త్వరగా భోజనాలకి లేవండి."

"తమ్ముడు వచ్చి గంటఅయినా పిడికి వత్తా లేదు. ఏమమ్మా నిర్మలా. మమ్మ కొత్త గమనించేది వున్నదా లేదా?" అన్నారు నవ్వుతూ.

కృష్ణ లేచినవ్వు తెచ్చుకుంటూ... అంది... మాకే మిక మూర్ఖ్యంచెయ్యటం "బాట సుపిప్ప గదిలోకి వెళ్ళాడు బట్టలు మార్చుకోటాని

విమల ఆనందరావుగారి దగ్గరగావచ్చి హదంది కృష్ణకి పెళ్ళి తర్వాత కొత్త వస్తువచ్చి కదూ ఇప్పుడే బాగున్నాడు ..చక్కగా వొ క్క తగ్గ లావు...అ ముఖంలో యెంత హుందాతనం వుందో.. పెళ్ళికి మరీ సన్నగా గెడకర్రలాగా వు వాడు... దానువాడు అయితేనేం...కళగల ము కదూ? యెంతైనా...మన నిర్మల చాలా అదృష్ట వంతురాలు కదూ?

"నిర్మల అదృష్ట వంతురాలే... ...మా తమ్ముడే... ఈ పెంకె ఫుటంలో తం వడు తున్నాడు. నాకు తెలియక అడుగుతా.. తమవచ్చి యెంతసేపైంది...వచ్చి ... కానీ మ పెళ్ళైనా కావాలా అని అడిగిందా?"

"మీదంతా...గొడవ...దానికి గావుండి. జడనిండుగా పువ్వులు కుట్టాను కదూ. ము అని మొత్తుకుంటున్నా బలవంతంగా పూలు వేశాను. చక్కగా వత్తైన పెద్దజడ బారెడు పువ్వులు కుడితే యెంత బాగుంటను కున్నారు."

"అలాగా! ఏదీ నిర్మలని ఒక్క సారి ఇలా రమ్మని పిలు.

"సరేగాని...మరి...నీకూ పెద్దజడ నిండుగా పూలు..." నవ్వుగా నవ్వారు ఆనందరావుగారు.

"ఛీ... యెవరన్నా వింటే న వ్వుతారు. వయస్సు వస్తున్నా ఏం ప్రయోజన అదిగో కృష్ణ వస్తున్నాడు.."దూరంగా జరిగింది.

భోజనాలు పూర్తై పడకగదిలో వచ్చింది నిర్మల. అప్పటికిగాని నిర్మల అలంకరణ సరిగ్గా చూడలేదు కృష్ణ. జడలోని మల్లెలు విచ్చుకుని సువాసనలు వెదజల్లుతున్నాయి. తెల్ల చీరె మీద నక్షత్రాల్లాగా మెరుస్తున్నాయి జరీపువ్వులు. మొదటి రాత్రికూడా ఇలా పువ్వులు కుట్టుకోలేదు నిర్మల. ఈ రోజు బహుశా అక్క బలవంతం కాబోలు ఇదంతా.

పొద్దుటినించీ తను పడిన నరకయాతన గుర్తు వచ్చింది కృష్ణకి. ఇప్పుడు తన కర్తవ్యం?

లెక్చరర్‌గారి మెదడులో యెన్నో జవాబులు సినిమా రీలులాగా గిరగిరా తిరుగుతున్నాయి. నిర్మల తమలపాకులు చిల్చి చిలకలు చుట్టటం యెంతకీ పూర్తి కావటం లేదు.

యెవరు ముందు మాట్లాడాలి?

నిర్మలకి అక్క వున్న రెండురోజులూ రెండు క్షణాల్లాగా గడిచిపోయినాయి. ఇల్లంతా చిన్న బోతోంది వాళ్ళు వెళ్ళిపోవటంతో.

"నిర్మలమ్మా అంటూ పొరుగింటి భ్రమరాంబ గారు రావటంతో అంతవరకూ వున్న స్తబ్ద వదిలి నిర్మలకి కొత్త ఉత్సాహం వచ్చింది. "రండి పిన్నిగారూ." అంటూ ఆహ్వానించింది.

"అక్కయ్య బావా వెళ్ళినట్లున్నారు."ఇల్లంతా కలయజూస్తూ అన్నది.

"అవును పిన్నిగారు పొద్దునే వెళ్ళిపోయారు. యేమీ తోచటం లేదు."

"అవునుతల్లీ నాకే యేమిటోగా వున్నది. సరే గాని...ఆ"శ్రతరి" పుస్తకం ఒక్కసారి ఇస్తావా భోజనాలు అయిపోయి కూడలేమో కుట్టు నేర్పు కుంటానంటూ మహిళామండలికి వెళ్ళింది. పిల్లలు స్కూలుకు వెళ్ళిపోయారు. అబ్బాయి నాలుగు మెతుకులు కొరికి ఆఫీసంటూ హడావిడిగా వెళ్ళిపోతాడు. ఇంకమిగిలింది నేనూ మీ బాబాయిగారూ, అందుకే యేమీ తోచటం లేదు. నీ దగ్గర పుస్తకమున్నా పట్టు కెళ్ళి చదువుతూంటే కాస్త కునుకన్నా పడు తుందేమో అని. ఇలా వచ్చా ...ఇన్ని పుస్తకాలు వుండగా ఆ "శ్రతరి" యే కావాలంటా రంటారేమో... మీ బాబాయిగారు మరీ మరీ చెప్పి పంపారు. ఆయన ఇప్పటికి యే పది హేను సార్లో చదివేశారు. మళ్ళీ కావాలంట... యే మాటకా మాటే... నాకూ చదవాలనిపిస్తుంది. నవ్వింది నిర్మల... "అలాగే ఇస్తాగాని... పిన్ని బాబాయి గారితో తగూపడు తున్నారెందుకూ?"

"పిన్ని సాయంత్రం సంగతా... యేం చెప్ప నమ్మా...నాఖర్మ...మీ బాబాయి వున్నారుచూశావూ ఆయుష్షు చూసినా... ఆయన బుద్ధుల్ని చూసినా, నా ఒళ్ళు మండిపోతుంది. యే వయస్సుకి తగ్గ బుద్ధులు ఆ వయస్సుకి వుండాలా అక్కర లేదా. నిర్మ లమ్మా నువ్వు చెప్పు? ఇన్నేళ్ళొచ్చి...పూరుషోత్తం బొంది... కాటి కమ్మంటోంది. ఇప్పుడా అశ్లీ నారికి చదివేది? చెప్పుకుంటే సిగ్గు. ఈడొచ్చి పిల్ల ఇంట్లో వుందిగదా... దాని కళ్ళబడితే... పిల్లల బుద్ధులు తగలబడిపోవూ? మీకిదేం పోయే కాలం అని నేను చివాట్లేస్తే.

"అప్పే నాకేం తెలియదు....అలా చాటుగుండా చదువుతుంటే... యేమిటబ్బా అని చూస్తున్నానే..." అంటారు,


నిజమేంటే... ఈ పుస్తకం నువ్వు చదువు తున్నావా అంటే అది నెత్తీనోరూ కొట్టుకుంటూ కాదు నాయనమ్మా తాతగారే ప్రతినెలా యెక్కడ నించో తెచ్చి రహస్యంగా చదువుతారు. యేమిటబ్బా అని తీశాను అంతే అంటుంది.

యెవరు చెప్పేది నిజమనుకోను. ఇద్దరూ నాకు తెలియదంటే నాకు తెలియదని పైగా నన్నే వేధి స్తున్నారు."

నిట్టూర్చింది భ్రమరాంబ.

"నిజంగానే బాబాయిగారు యెరగరేమో! అయితే

రేంప్ కొన్నారూ- సిన్మాకి డబ్బులిస్తావా ?
సిన్మాకెళ్ళొస్తున్నానని అమ్మతో చెప్పె
య్యనా! తొరగా తేల్చెయ్!!



బాబాయిగారు అలాంటివి చదివితే నష్ట ముంది.
పిల్లలయితే పోనీ..."
నిర్మలని ఇంక మాట్లాడనీయలేదు.
"బాబాయి సంగతి నీకు తెలియదమ్మా యన్ని
కట్టుకుని...నేను పడ్డబాధ అంతాఇంతానా అయ్యో
కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుం , అలా
కపురు-గరళం మింగినట్లు మింగి పూరుక టున్నా
కనుకనే ఈ జీవితం ఇలా వెళ్ళిపోతుంది వయ
స్సులో ఆయన నన్ను పెట్టిన తిప్పలుఅన్నీ ్నా?
పగవాళ్ళకు కూడా వద్దు నా బాధ.
తగలడ్డంత ఆ స్త్రీవుందని 9సంవత్సరా౽ ంటవి
వన్ను ముప్పై పై బడ్డ పాతచింతపండు ౽ గున్న
మీ బాబాయికి కట్టబెట్టారు మావాళ్ళు. పె సినిమ
కాలేదు ... ఇంకా యెప్పుడవుతుందని ాళ్ళె
కొందర పడిపోతుంటే మా వాళ్ళు ఆయన వేగ
శేక కానరానికి పంపించేశారు. ఆయన పరత
వడ్డప్పే నేనువకమూడువెళ్ళేవరకూరజస్వరం: లేదు.
మీ బాబాయి రాక్షసుడంటే నమ్ము. ఆయ ్రర్న
అంటేనే నాకు వళ్ళంతా గొంగళిపురుగు పా నట్టు
వుంటుంది. యేమిటో వెధవ జన్మ. మా కా ంలో
మరీ మూర్ఖంగా చచ్చేవాళ్లు. యెన్నన్నా స్తు
నిర్మలమ్మా. ఈ రోజుల్లోనే నయం. ఒకరి కరు
కాస్త కాకపోయినా కాస్త అర్థంచేసుకుంటు రు.
మీలాంటి భార్యాభర్తలని చూస్తుంటే చిలకా రిం
కల్లాగా కన్నుల పండుగ్గా వుంటుంది."
నిర్మల ఆలోచనల్లో మునిగి పోయింది. సం
పిన్నిగారి మనస్సులో యెంత ఆవేదన వుందీ ..
ఆయనంటే అంత అసహ్యం వున్న ఈమె పై
సంవత్సరాలు యెలా కాపురం చేసిందో? ం
గానే దేకి కోమటిలాగా వుంటారు బాబాయి. ప ని
రంగులో చూడటానికి బాగానే వుంటుంది ను
బాంబగారు.
పుస్తకం తీసి యివ్వటంతో మెల్లగా లేచి స్వ

పోయింది ఆవిడ. నిర్మల ఆలోచనలు సాగిపోతు న్నాయి. పిన్నిగారిలాంటి సున్నిత మనస్కులు యెంత నలిగిపోయారో పూర్వపు మూర్ఖఆచారాలకి. ఆలోచిస్తుంటే ఈ రోజుల్లోనే నయం మరోసారి అనుకుంది మనస్సులో.

కృష్ణ మామూలు టైముకే కాలేజీనించి వచ్చే శాడు. మల్లెల పొట్లం టేబుల్‌మీద పెడుతూ "రాణీ గారు ... ఆలోచనా సముద్రంలో తేలిపోతున్నట్టు న్నారు. ఇంకా రెడీ కాలేదు. కనీసం కాస్త కాఫీ అయినా పోస్తారా ఈ దాసుడికి?" అంటూ బట్టలు మార్చుకుంటూ నిర్మల ముఖం చూడకుండానే అల వాటు ప్రకారం మాట్లాడేస్తున్నాడు.

"హూ...ఈ మొనగాళ్ళని నరికి ముక్కలు ముక్కలు చేసినా పాపంలేదు...రాక్షసులు...

ఉలిక్కిపడ్డ కృష్ణ చేతిలోని టవల్ క్రింద పడి పోయింది.

"మళ్ళీ ఈ తుఫానుకి కారణం..." గొణు క్కుంటూ మెల్లగా బాత్‌రూమువైపువెళ్ళిపోయాడు.

నిర్మల నిర్లక్ష్యంగా అందించిన టిఫెనూ కాఫీ బుద్ధిమంతుడిల్లే పూర్తిచేసి ... అసలేం జరిగి వుంటుందీ అని ఆలోచిస్తున్నాడు పేపర్ ముఖానికి అడ్డుపెట్టుకుని నిర్మలని గమనిస్తూ.

ఆలోచించి ఆలోచించి అలసట చూపిస్తున్న ముఖం కళ్ళు చెదిరిన కుంకుమా నిర్మలలోని అశాంతికి చిహ్నాలుగా కన్పిస్తున్నాయి.

"నిర్మలా! అలా షికారుకివెళ్ళవస్తాం త్వరగా రెడీ అవు ... పోనీ సినీమాకు వెడదాం టైము అయిపోయినట్టుంది..."

ఆమె కదలిక గమనిస్తూనే అన్నాడు.

నిర్మల రెడీ అయి వచ్చింది— ఇద్దరూ నడు స్తున్నారు. రోడ్డులైట్లు దేదీప్యమానంగా వెలుగు తున్నాయి. సంభాషణ యెలా మొదలుపెడితే యే మలుపు తిరుగుతుందో అని ఆలోచిస్తూనే అన్నాడు.

"మీ అక్కా వాళ్ళు వెళ్ళగానే ఉత్తరం రాస్తా నన్నారా?"

"ఊ..."

ఇంక మాటలు కరువైనాయి కృష్ణకి. అబ్బ యేం ఆడవాళ్ళు చచ్చినా అర్థం కాదు.

"అమ్మగారూ అమ్మగారూ సికారు కెల్తున్నారు లాగుంది." యాదమ్మ మొగుడు దణ్ణం పెడుతూ అడిగాడు.

"నిర్మల వాడివైపు చుర చురా చూస్తూ

"ఏం యాదమ్మ రెండురోజులుగా పనికిరాలేదు. మళ్ళీ తగూ పడుతున్నారా" అంది కోపంగా.

"లేదమ్మా...కాస్త నలతగా వుంది."నసిగాడు తల గోక్కుంటూ

"మళ్ళీ తాగొచ్చి తన్నేకారేమిటి?" కృష్ణ అన్నాడు కోపంగా

"లేదు దొరా...అన్నం తినబుద్ధిలేదు. ముంత కింద పప్పు కావాలంది. తీసకెడుతుండా. ఇదిగో' అంటూ కొంగు ముడి విప్పాడు.

"వళ్ళు బాగాలేదంటే ఈ చెత్త తింటే మరీ రోగం రాదూ యేడిసినట్లుంది నీ తెలివి .... యే డాక్టరుకైనా చూపించలేక పోయావూ?"

యెంచేత్తైనా కాకపోయినా, ఈ ఘనకార్యం." అంటూ కృష్ణని చూసి నవ్వింది.

"ఏమిటి అమ్మగారిఆగ్రహం అంతలోనే ఆవిరి లాగా తేలిపోయింది, యేం కథ...అంత త్వరగా క్షమించేశావు."

"పాత కథే...యాదమ్మకి నాలుగోనెల."

"ఓ...మైగాడ్ ... తొమ్మిదో సంతానం ... యెలాగైనా...స్త్రీలు సూక్ష్మగ్రాహులు. ఇట్టే కని పెట్టేశావు.

"అయినా మొగాడు కళ్ళల్లో కారం జల్లుతూనే వుంటాడు.

మౌనం వహించాడు కృష్ణ. "కథ అడ్డం తిరిగింది" అనుకుంటూ.

పార్కులో జనం పల్చగా వున్నారు. ఇద్దరూ కూర్చున్నారు. మంచుకి గడ్డి తడిసి చల్లగా తగు ల్తోంది నిర్మలకి.

"అబ్బ" చలిగావుంది." పమిట తలమీదుగాదే కప్పుకుంటూ అంది.

"షాలూ" తెచ్చుకోకపోయావా ... ఇలా దగ్గ రకిరా ఒక్క క్షణంలో చలిని పోగొట్టే మంత్రం నా దగ్గరవుంది. "చెయ్యిపట్టుకుని దగ్గరకు లాక్కు న్నాడు.

"సిగ్గులేదు." దూరంగా జరిగింది. చెయ్యిగింజు కుని.

"లూ" ఇంకాస్త దూరం జరిగాడు. కృష్ణ.

"అబ్బ... అంత దూరం కూర్చుంటే మాట్లా డేది. యెరా...చూడండీ యీ రోజు మనవకింటి పిన్నిగారు వచ్చి చాలాసేపు కూర్చుని...తన గోడు వెళ్ళబోసుకుంది....పాపం పిన్నిగారు. ఎంత కష్ట జీవో... ఆయన వట్టి దుర్మార్గుడు. పాతచింత పండులా ముఖమూ ఆయన. అంత పెద్దదైనా ఆవిడ ముఖం ఇప్పటికీ ఎంత బాగుంటుందో కదూ

"సేమో నేను పరీక్ష చెయ్యలేదు."

"పాపం" అంటూ అన్ని వివరాలూ చెప్పిం



అబ్బ వుండండి! మరీ మీరు పిల్లాడైపోతున్నారు!!

అందుకే నండీ ... నాకు మగవాళ్ళంటే చచ్చే
మంట అంది కసిగా చూస్తూ.

"హతోస్మి... భూమి గుండ్రముగా వు ంను"

"ఏమిటీ... బడివంతుల్ని కలలో కూ మర్చి
పోరు." చెప్తుతూ అంది.

"సరే... ఇంక వెడదామా" అనుజ్ఞ స్తట్లు
చూశాడు.

"అదికాదు నేను ఇంతసేపటినించీ ఒక వక
వన చెప్తుంటే బెల్లంకొట్టిన రాయిలాగా విని క్కా
సానుభూతి మాటైనా అన్నారా? పాపం. పిన్ని
గారు.." భ్రమరాంబ తన గాథ చెప్పినప్పు ఎంచీ
నిర్మల మనస్సులో దృశ్యం కోణసంగదిలో చిన్న
పిల్లగా భ్రమరాంబ భయపడి పరుగెత్తు ె ష్టట్లా
బాబాయిగారు ఆమెనో దుమూని వండిరిమం ఎపకి
లాక్కు వెళుతున్నట్లూ కన్పిస్తోంది.

చెప్పినవన్నీవిని కృష్ణ మొద్దులా చి లాగా
ఒక్క సానుభూతి వాక్యమైనా అనకపో కంతో
మరీ రెచ్చిపోయింది. అయినా తన పిచ్చిగా .. ఈ
మొండిమనిషికి యేంచెప్పినా ఒకటే అన ంటూ
లేచింది.

"పాపం పిన్నిగారు.కాదు కాదు.బాబాం ారూ"
అనుకున్నాడు కృష్ణ మనస్సులోనే.

*　　*　　*

ఆరోజు ఆదివారం.. నిర్మల పుట్టి రోజు
కూడాను.

పిండివంటలు ప్రత్యేకంగా తయారు తన
స్నేహితులని పార్టీకి పిలిచింది. నిర్మల ేటుల్లో
అమృతంవుండి. లేకుంటే పదార్థాలకి అ ు రుచి
రాదు.

"మీ స్నేహితులు వచ్చే సమయానికి ు మీ
మధ్య అడ్డం యెందుకు? అలా తిరిగి స్తాను"
అంటూ స్కూటర్ బైటకుతెస్తున్న కృష్ణ ష్టంగా
నిలబడింది నిర్మల. "ఈరోజు మీరు క్కడికి
వెళ్ళటానికి వీలులేదు" అంటూ.

అప్పటికే నిర్మల ముఖంనిండా కో ుటు
ఆక్రమించుకున్నాయి. అయినా ప్రసన్నం ఫుం చ
త్నానికి ప్రయత్నిస్తూ, "చూడండి ... రోజు
నా పుట్టిన దినం కదా, అయినా మీరు ె ..."
ఆగిపోయింది. ఆదివారం పొద్దుంట కృష్ణ
బయటకి వెడితే, ఇంక తొమ్మిది తర్వాత ి కష్ట
చేరడని నిర్మలకి బాగా తెలుసు. ఈ రో విజయ
దగ్గరకి వెడతాడనే సంగతితెలిసే అది జ ్ండా
చెయ్యాలని నిర్మల చేసే ప్రయత్నం అ కృష్ణకి
తెలుసు.

"మీ రెక్కడికీ వెళ్ళటానికి వీలులేదు స్కూటర్
మీదనుండి అతని చెయ్యిని బలవంతంగా తీసేస్తూ
అంది.

కృష్ణ మొహంలో నవ్వు మాయమైం
"నిర్మలా!" కఠినంగా అన్నాడు.

"మీరు నన్ను మభ్యపెట్టలేరు. మీ ్భావం
నాకు బాగాతెలుసు. చెయ్యాలనుకున్న వ చేసితీర
తారు. కాని ... కాని ... ఈరోజు నే అంతు
తేల్చుకుంటాను. నాకు యెంత విలువ వ నో..."

కృష్ణ మౌనంగానే స్కూటర్ తీ ప్రయ



త్నంలో పున్నాడు.

"ఈరోజు మీరు నా మాట కాదని వెళ్ళారంటే ... వెళ్ళారంటే యేమవుతుందో తెలుసా? నా శవాన్నే చూస్తారు ... దీని క్రిందే పడి..." అంది రోదిస్తూ.

నిర్మల నోరు చప్పున మూసేసి ... నిమ్మీ... శుభమా అంటూ యేం మాటలివి?

మరి రండి లోపలికి...అప్పుడుగాని నా నోరు మూసుకోను."

హతాశుడైన కృష్ణ వరండాలోని ఈజీచైరులో కూలబడ్డాడు. నిర్మల కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ "ఇంక వెళ్ళడు" అనే ధైర్యంతో లోపలికి వెళ్ళిపోయింది.

వారానికి ఒక్కసారి ఆదివారం.

ఈ రోజు ప్రత్యేకత...దీని విలువా...రెండు హృదయాలకే తెలుసు. ప్రపంచంలో మరెవరూ దీని విలువను తెలుసుకోలేకపోవచ్చు. సోమవారం ఉదయం నించీ ఆదివారం కొరకు యెదురు చూస్తూ వుంటుంది విజయ. ఆదివారం దగ్గరకి వస్తోందనే సంతోషంతో శుక్రవారం, శనివారం నిద్రకూడా పోదు. సూర్యభగవానుని ప్రార్థిస్తుంది. "త్వరగా అస్తమించి ... తిరిగి వుదయించు భగవాన్" అంటూ. విజయేకాదు కృష్ణకూడా యెదురు చూస్తూ వుంటాడు. కాని ఈ విషయం నిగూఢమైన అతని హృదయ కుహరంలో గోప్యంగా దాగి వుంటుంది.

నిర్మలం పూడవించి రాత్రికితం విజయ ఇంటికి ప్రతిరోజూ వెళ్ళేవాడు, కాని నిర్మల వచ్చిన దగ్గర నుంచీ ఆమె వంటరిగా వుండవలసి వస్తుందనీ ఆ తర్వాత కొత్త ఆలశ్యంగా వస్తే ఆమె చేసే హంగామా భరించలేక వారానికి ఒక్కరోజు మాత్రమే ప్రత్యేకించాడు విజయకి.

★

# తిరిగొచ్చిన కథ

(52 వ పేజీ తరువాయి)

కూర్చున్న సుందరంకు బులెటిన్ వచ్చింది బాచీ నుంచి.

దాని సారాంశం — గురూ! కొంపలంటుకు పోతున్నాయ్. 'నెవర్ సచ్ పబ్లారిటీ'అన్నరివ్యూను చదివిన మనకోసం యీ రోజే మార్నింగ్ షోతో రిలీజ్ 'జిగ్రిదోస్త్' అరిగి పోయిన రికార్డు గాడి లెక్చర్‌నీ వింటూన్నావని తెలిసి నేనెంతగా సిగ్గు పడుతున్నానో ఎలా తెలియజేయడం! అందుకే నాముఖం నీకు చూపించలేక బులెటిన్ ద్వారా తెలియబరుస్తున్నా, వెంటనే బయటపడు 11-30కి షో ఇట్లు సెరిపతి బాచ్.

తన ప్రక్కనే కూర్చున్న విచ్చేశ్వరావును మోచేత్తో పొడిచి "పిచ్చి నాయనా" నా యీ పుస్తకాలను నీ రూంలో పడేసి వుంచు. నేను మళ్ళీవచ్చి తీసుకెళ్తాను. అర్జంటు పనులున్నాయోయ్ బయట" అని పుస్తకాల నక్కడ పెట్టేసి లెక్చరర్ బోర్డు మీద ఏదో వ్రాస్తుంటే మెల్లిగా బయటికి జారు కున్నాడు ప్రక్కనున్న గుమ్మంలోంచి.—"

చదవడం ఆపాను. మంచినీళ్ళు తాగుదామని.

మా విద్యార్థుల అలవాట్లను మా చలం అంత బాగా ఎలారాయగలిగాడా అని ఆశ్చర్యంతో నోళ్ళు తెరిచారు అందరూ.

"ఇంత ఒరిజినాలిటీ ఉండే కథను ఎవరూ పబ్లిష్ చేయరు గురూ. లవ్ ఎఫైర్స్ యిన్‌సర్ట్ చేసి పేజీలకు పేజీలు పెంచి, మధ్యలో ఒక సస్పెన్సు సృష్టించి. ఎవరికీ ఎంత ఆలోచించినా అర్థంకాని తీరులో కథను ముగింపజేస్తే తప్ప మిగిలినవాళ్ళు వేసుకోరు" అని ఆగి.

"మన చలం లాంటి వర్ధమాన రచయితల్ని వెలుగులోకి తీసుకు రావాలంటె మనమే ఒక పత్రిక ను స్థాపించి వాడికో సంపాదకత్వాన్ని అంట గట్టి మారు పేర్లతో అన్నీ వాడి ఆర్టికల్స్ వేస్తూ ఉందాం. వాట్ డూ యూనే మై ఫ్రెండ్స్" అన్నాడు సుబ్బారావు.

విద్యార్థులకు ఉపయోగకరమైన సంఘటనే లెన్నో ఉన్నా చలం వ్రా సి న 'ఎయిడ్స్ టు స్టూడెంట్స్' తిరిగి వచ్చిన కారణంగా యువకుల్లో (ఆ బృందంలో మాత్రమే) నవ చైతన్యం పెల్లుబికి క్రొత్త పత్రిక స్థాపనకు సన్నాహాలు చేయ నిర్ణయించడమైనది.

సో. నాకూ అవకాశం వస్తుంది కాబోలు.

★